18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 22 మార్చి 2025
పేజీలు 8



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా. 6:23 (శనివారం)
సెహరీ
ఉ. 4:52 (ఆదివారం)



**నేడు 1.55 లక్షల పంట కుంటలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం** 2

# పంట కుంటల ప్రాధాన్యాన్ని చాటిచెప్పండి

**వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 21, మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రివర్యులు దిశానిర్దేశం చేశారు. వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు. రోజువారీ సగటు వేతనం రూ. 300 వచ్చేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న సమీకృత పంట కుంటలు, వివిధ పనులపైనా మార్గనిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బందిలేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. మిగతా 2లో

రూ.1454 కోట్లతో..

# నేడు బెజవాడ బడ్జెట్




**ప్రత్యేక బడ్జెట్‌లో ప్రవేశపెట్టనున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి**

**ప్రజల క్షేమం, నగరాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన చేశామన్న మేయర్**

వివరాలు 8లో...



# రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ

**100 బృందాలతో తనిఖీలు**

**మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై దాడులు**

**రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**

**విజయవాడ బ్యూరో, మార్చి 21, మేజర్ న్యూస్ :** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నిర్దేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్, స్థానిక పోలీసు లు, డ్రగ్స్ డిపార్ట్ మెంట్ ల ఆధ్వర్యంలో టీమ్ గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీల పై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఐజీ ఆకే రవి కృష్ణ, తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ఆదేశాలతో, హోం మంత్రి వంగలపూడి అనిత సూచనలకు అనుగుణంగా ఆపరేషన్ గరుడ ను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర డిజిపి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గుణదలలో మందుల షాపు వద్ద పాత్రికేయులతో ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ ఈ తనిఖీలకు ఆపరేషన్ గరుడ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో మిగతా 2లో...

ప్రజలంతా అభివృద్ధిలో..

# భాగస్వామ్యం కావాలి

**గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందించాలని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. బందరు స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం నగర పరిధిలోని పాత రైల్వే స్టేషన్ నుంచి బందరుకోటకి వెళ్లే రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఇతర కూటమి నాయకులతో మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### పంట కుంటల ప్రాధాన్యాన్ని చాటిచెప్పండి

పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని.. ఈ సమీకృత పంట కుంటల లాభాలను రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 1.55 లక్షల పంట కుంటలను ప్రారంభించనున్న ఉప ముఖ్య మంత్రి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ నెల 22న శనివారం ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుని రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటలను ఉప ముఖ్య మంత్రి ప్రారంభించుచున్నారు. ఎన్. టి. ఆర్ జిల్లాలో మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెల లో 3000 పంట కుంటలను లక్ష్యంగా నిర్దారించుకోవడం జరిగినది. రేపు అనగా 22.03.2025న అన్నీ మండలాలలోని అన్నీ గ్రామ పంచాయతీలో పంట కుంటలను రేపు పనులు ప్రారంభించే విధముగా చేర్యలు తీసుకోవటం జరిగినిది. పంట కుంటలతో పాటుగా వాటి గట్ల పై కూరగాయాల మొక్కలు పెంచడం ద్వార అదనపు ఆదాయం పొందేలా చూడాలని, అల్లే పంట కుంటలలో చేపలను పెంచడం ద్వారా రైతులకు అధిక ఆధాయము పొందేలాగా చూడాలని ఉప ముఖ్య మంత్రి అధికారులకు సూచించారు. అల్లే ఉగాది నుండి వారం రోజులు పాటు ప్రత్యేక వారోత్సవాలు ద్వార పల్లె పండుగలో మంజూరై పూర్తి కాబడిన సిమెంట్ రోడ్లను, గోకులాలను గౌరవ ప్రజా ప్రతినిధులు ద్వారా ప్రారంభించి గ్రామాలలో ఒక పండుగ వాతవరణాన్ని జరుపుకోవాల్సినదిగా తెలియజేయటం జరిగినది. అల్లే ఇంకనూ పూర్తి చేయవలసిన సిమెంట్ రోడ్ల ను ఈ నెలాఖరుకు పూర్తి చేసి బిల్లులు అప్లోడు చేయవసినదిగా పంచాతీరాజ్, గ్రామీణా అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ వారు తెలియజేసినారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి హస్త కళాకారులకు ముడి సరుకు లభ్యత పెంచే తెల్ల పొణికి మొక్కలు,అనకాపల్లి,అల్లూరి సీతారామారాజు జిల్లాలలో ఏటికొప్పాక హస్త కళాకారులకు కావలసిన ముడి సరుకు లభ్యత పెంచే అంకుడు మొక్కలు, విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాలలో బొబ్బిలి వీణ బొమ్మల తయారికి కావలసిన పనస మొక్కల పెంచడానికి చర్యలు చేపట్టం జరిగిందని ఉప ముఖ్య మంత్రి తెలియజేశారు. రేపు అనగా ది :22.03.2025 అని గ్రామాలలోను పంట కుంట పనులను ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి ప్రాంభించవలేను, అల్లే రైతులందరికి అవగాహన కల్పించి పెద్ద ఎత్తున పంట కుంటలను గుర్తించి పనులను చేపట్టవలసినదిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వారు ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయమే పనికి హాజరు కావటం, మెడికల్ కిట్, ఓఆర్స్ పాకెట్స్ అందుబాటులో ఉంచుకోవటం తగినంత నీడ సౌకర్యం కలిపించుకోవటం వంటి వాటిని ఏర్పాటు చేయమని పంచాతీరాజ్, గ్రామీణా అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ వారు తెలియజేశారు.

### గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి నడుద్దాం.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**రూరల్ మండలం చౌటపల్లిలో ప్రజా వేదిక నిర్వహించిన ఎమ్మెల్యే.**



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ప్రజల నుండి ఆయన వినతులను స్వీకరించారు. ప్రజా వేదికలో వచ్చిన వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము అధికారులతో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కలియతిరిగిన తనకు ప్రజల సమస్యలపై అవగాహన ఉందన్నారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న తాగునీటి, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ఆ దిశగా ముందుకు వెళుతూ ఇప్పటికే అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలియచేశారు. అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి





(మొదటిపేజీ తరువాయి)

కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మచిలీపట్నం పోర్టు రోడ్డుకు ఎంతో ప్రత్యేకత ఉందని, గతంలో పోర్టుకు వెళ్లేందుకు ఈ రహదారిని ప్రధానంగా ఉపయోగించడం వల్ల పోర్టు రోడ్డుగా ప్రసిద్ధి చెందిందని నాటి సంగతులను మంత్రి గుర్తు చేశారు. తర్వాతి క్రమంలో రహదారి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో అధ్వానంగా తయారైందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక స్వచ్ఛ బందరు కార్యక్రమంతో మొత్తం శుభ్రం చేశామన్నారు. ప్రస్తుతం ఈ రోడ్డును మరింత సుందరీకరణగా తీర్చిదిద్దే క్రమంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి పచ్చదనంతో ఆహ్లాదకరంగా మార్చేందుకు నేటి కార్యక్రమంతో శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వం, కూటమి నాయకుల సహకారంతో నగరం మొత్తాన్ని ఇదే రీతిలో పచ్చదనంగా మార్చేందుకు, రహదారులను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా నగరంలో రహదారులకిరువైపులా ఉన్న ఆక్రమణలను ఇప్పటికే తొలగిస్తూ వస్తున్నామని, అయితే చేస్తున్న ఈ పనిని అతి తక్కువ మంది వ్యతిరేకిస్తున్నప్పటికీ అధిక మొత్తంలో ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, తమ సలహాలు, సూచనలతో బందరు అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. విజన్ 2047, పీ4 కార్యక్రమాలు పేదరికం లేని సమాజ నిర్మాణం, పరిశుభ్రత, సుందరీకరణ, పట్టణ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలన్నారు. నగరంలోని రహదారులపై పశువుల సంచారంతో ప్రమాదాలకు ముప్పుగా మారిందని, దీనిని అధిగమించేందుకు మంగినపూడి బీచ్ ప్రాంతంలో 15 ఎకరాలు కేటాయించి, పట్టించుకోని పశువులను అక్కడకు తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలోని ముడా ఏరియాని సి ఆర్ డి ఏ రాజధాని పరిధిలోకి తీసుకువచ్చే విధంగా జిల్లాలోని ముఖ్య నాయకులతో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థిస్తామన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత రెండూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలని, ఆ స్ఫూర్తితో మచిలీపట్నం నగరాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారన్నారని, వారి సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, తలారి సోమశేఖర్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజులు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ గరుడ

(మొదటిపేజీ తరువాయి)

ఆపరేషన్ గరుడ ను నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ గరుడ లో భాగంగా శుక్రవారం ఉదయం గుణదలలో గల ముందుల షాపుల్లో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మెడికల్ షాప్స్ లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని అటువంటి మందుల అమ్మకం జరుగుతుందేమో పరిశీలిస్తున్నామన్నారు. అల్బెండజోల్ వంటి కొన్ని మత్తు ఇచ్చే టాబ్లెట్స్ ఇంజక్షన్స్ ను కొనుగోలు చేసి యువత బానిసలుగా మారుతున్నారు.. గంజాయిని కట్టడి చేస్తున్న నేపథ్యంలో యువత ఈవిధమైన నిబంధనలకు విరుద్ధంగా మందులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. గతంలో కంటే కట్టుదిట్టంగా ఎన్ డి పి ఎస్ యాక్టును అమలు చేస్తామన్నారు. యువత ఇలాంటి మత్తు టాబ్లెట్ లకు బానిసలు కాకుండా ఉండాలని వారికి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు జరిపి ఇటువంటి అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ తెలిపారు. డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మందులకు సరిగా బిల్లులు ఇవ్వని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపుల్లో విక్రయించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మందులను అమ్మే మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు.

### అవనిగడ్డలో ఆపరేషన్ గరుడ..

**మెడికల్ షాపులలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు**

**ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న షాపులపై చర్యలు**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గరుడ టీమ్ బృందం అవనిగడ్డ లోని మెడికల్ షాపులలో తనిఖీలు చేపట్టింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఐజీ రవికృష్ణ నేతృత్వంలో విజిలెన్స్ ఎస్పీ కె.నగేష్ బాబు బృందం మెడికల్ షాపులలో మందులకు సంబంధించిన రికార్డులను, స్టాక్ ని పరిశీలించి, షాపు నిర్వహణలో అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించి, అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్, నిద్ర మాత్రలు, ఆల్ప్రజోలమ్, రెస్టిల్, ట్రమడల్ వంటి మందులను స్వాధీన పరచుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ అవనిగడ్డ లోని భార్గవ మెడికల్స్ లో సుమారు 55000 రూపాయల మందులను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను రూపొందించి తగిన విచారణ చేపడతామని, ఎన్డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్పీ కె.నగేష్ బాబు, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్, డ్రగ్ ఏడీ అనిల్ కుమార్, అవనిగడ్డ డిఎస్పి విద్యశ్రీ, సిఐ యువకుమార్, ఎస్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కు పాదంతో అణిచివేయండి



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ నియోజకవర్గ ప్రజల శాంత్రి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పోలీస్ అధికారులకు సూచించారు. గుడివాడ పట్టణం రాజేందర్ నగర్లోని తన స్వగృహంలో నియోజకవర్గ పరిధిలోని రూరల్, వన్ టౌన్, టూ టౌన్ సిఐలైన సోమేశ్వరరావు, శ్రీనివాస్, నాగా దుర్గ ప్రసాద్ శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గంజాయి నియంత్రణ, క్రికెట్ బెట్టింగ్స్, తదితర అంశాలపై మాట్లాడిన ఎమ్మెల్యే రాముకు శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సిఐలు వివరించారు. రౌడీ షీటర్ల కదలికపై నిఘా ఉంచామని, గంజాయి, క్రికెట్ బెట్టింగులను అరికట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని టౌన్ సిఐలు తెలిపారు. టిడ్కో కాలనీలో అసాంఘిక శక్తులు ప్రబలకుండా ప్రత్యేక పోలీస్ టీం ఏర్పాటు చేశామని రూరల్ సోమేశ్వరరావు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అరాచక శక్తులు ఎంతటి వారైనా కచ్చితంగా అణిచివేయాలని పోలీస్ అధికారులతో ఎమ్మెల్యే అన్నారు.

# ఎస్.ఆర్.జి.ఈ.సి.లో రోటరీ క్లబ్‌చే ఉచిత వైద్య శిబిరం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కాలేజీ లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎస్.ఆర్.జి.ఈ.సి. ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో విజయవాడ నుండి క్యాపిటల్ హాస్పిటల్స్, గుడివాడ నుండి అర్క హాస్పిటల్స్, స్పెక్ట్రమ్ డాక్టర్స్ డయోగ్నోస్టిక్స్, లక్ష్మీ స్కిన్ క్లినిక్, శ్రీ సాయి శ్రేయాన్ కిడ్నీ & స్కిన్ కేర్ సెంటర్ వైద్యులు పాల్గొని, మధుమేహం, రక్తపోటు, ఇ.సి.జి., హృద్రోగ సమస్యలు, గర్భం సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధుల సమస్యలు, నరముల సమస్యలు వంటి వాటిపై ప్రాధమిక పరీక్షలు నిర్వహించి, వ్యాధి తీవ్రతననుసరించి అవసరమగు ప్రాధమిక అల్లోపతి ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ప్రదేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ, వైద్యులు, ఫ్యాకల్టీ క్లబ్ సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. క్యాపిటల్ హాస్పిటల్స్ నుం చి గైనకాలజిస్ట్ డాక్టర్ ఎన్. అశ్విని, కార్డియా లజిస్ట్ డాక్టర్ ఎం.కవితా ప్రియాంక, ఫిజీ షియన్ డాక్టర్ జె. పూర్ణచంద్ర రావు లు, అర్క హాస్పిటల్స్ అధినేత, మధుమేహ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.అజయ్ రాజ్, లక్ష్మీ స్కిన్ క్లినిక్ చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ సి.హెచ్.సుగుణావతి, శ్రీ సాయి శ్రేయాన్ కిడ్నీ & స్కిన్ కేర్ హాస్పిట ల్స్ యూరాలజిస్ట్ డాక్టర్ జి. సందీప్, స్పెక్ట్రమ్ డాక్టర్స్ డయాగ్నోస్టిక్స్ పాథాల జిస్ట్ డాక్టర్ పి. నిషాలి పాల్గొని వైద్య సేవలు అందించారు. ఉదయం గం.10ని.లకు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగించిన ఈ వైద్య శిబి రంలో సుమారు 200 మంది అధ్యాపకులు పాల్గొని, తమ ఆరోగ్య పరిస్థితులను ఆయా విభాగాల్లో నిర్వహించిన పరీక్షల ద్వారా నిర్ధారించుకుని, వైద్యులను సంప్రదించి తగు సలహాలు-సూచనలు పొందారు. స్త్రీలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదుల్లో పరీక్షలు నిర్వహించడం గమనార్హం.కార్యక్రమంలో చివరగా రోటరీ క్లబ్ సభ్యులకు, వివిధ విభాగాల్లో వైద్య సేవలందించిన వైద్య బృందానికి ఫ్యాకల్టీ క్లబ్ సభ్యుల, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తదితరులు జ్ఞాపికలను బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షులు టి.ఎం.రాజ శేఖర్, కార్యదర్శి జి. కిరణ్ బాబు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ వై. రెడ్డయ్య చౌదరి, మాజీ అధ్యక్షులు ఎ.సుబ్రహ్మణేశ్వర రావు, ఎం. రమణ మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి జి. నరేష్, సభ్యులు వై.నాగేశ్వర రావు, కె. వెంకటేశ్వరరావు, టి. ఉమామహేశ్వర రావు,జి.టి.ఎన్. వీరేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, యాజమాన్యం సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, ఫ్యాకల్టీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వి.వి.కె.డి.వి. ప్రసాద్, ఇతర ఫ్యాకల్టీ క్లబ్ సభ్యుల, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గంజాయి విక్రయాలను నియంత్రించాలి



**గన్నవరం, మార్చి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలంలో విచ్చలవిడిగా జరుగుతున్న గంజాయి విక్రయాలను నియంత్రించేందుకు పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి యువత జీవితాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. జల్సాలకు అలవాటు పడిన యువకులు గంజాయిని తీసుకువచ్చి విక్రయించడం, తాగడం చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి తాగిన యువకులు మత్తులో ఆడపిల్లలపై అఘాయిత్యాలకు తెగబడుతున్నారని అన్నారు. వీరపనేని గూడెంలో జరిగిన గ్యాంగ్ రేప్ లోని నిందితులు అందరూ గంజాయి విక్రయాలు చేసే వారే అని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామని చెప్పడం తప్ప చేతల్లో కనిపించడం లేదని విమర్శించారు. కొంతమంది పోలీసులు గంజాయి అమ్మే వారితో చేతులు కలిపి సొమ్ము వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. అదేవిధంగా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు కావడంతో యువకులు మందు తాగి రాత్రిళ్ళు బీభత్సం సృష్టిస్తున్నారని చెప్పారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాత్రివేళ ఆడపిల్ల బయటకు రావాలంటే భయపడే పరిస్థితి గ్రామాల్లో నేడు ఉందన్నారు. మద్యం ద్వారా ఆదాయం పెంచుకోవడం మాని, బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన మరో ఆరుగురు నిందితులను కూడా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. సీపీఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గన్నవరం మండలంలోని అల్లాపురం, దావాజీగూడెం, కేసరపల్లి, వి ఎన్ పురం, వీరపనేని గూడెం, చిన్న అవుటపల్లి, మర్లపాలెం, తెంపల్లి గ్రామాల్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు. కొంతమంది యువకులు చీకటిపడితే ద్విచక్ర వాహనాల్లో గంజాయి ప్యాకెట్లు పెట్టుకుని డోర్ డెలివరీ చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు గట్టి నిగా పెట్టాలన్నారు. మరో మైనర్ బాలికకు నష్టం జరగకముందే పోలీసులు గంజాయి ఆకతాయిల సంగతి తేల్చాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కె. వెంకటేశ్వరరావు, ఏసుదాసు, సాంబశివరావు, మీరా ఖాన్, మరియదాసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు అందక అల్లాడుతున్న ప్రజలు





**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి కూతవేట దూరంలో ఉన్న బీసీ కాలనీవాసులు త్రాగేందుకు గుక్కడు మంచినీరు కోసం వారం రోజుల నుండి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు.వ్య వహరిస్తున్నారు తప్ప మంచినీరు అందించడం లేదని వెంటనే మంచినీరు అందించాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఎస్.కె హుస్సేన్ కి బీసీ కాలనీలో మంచినీరు, విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ బీసీ కాలనీ ఓట్లు ఏ కొండూరుపంచాయతీ పరిధిలో ఉన్నాయని అందువల్ల అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఏమైనా ఉంటే కొండూరు సచివాలయం వారే చేయాలనీ మత్రియ తండా పంచాయతీ వారు అంటున్నారు అన్నారు. మత్రియ తండా పంచాయతీ వారు ఇంటి పన్ను బీసీ కాలనీవాసుల వద్ద వసూలు చేస్తున్నారని కాబట్టి అభివృద్ధి అనగా వీధిలైట్లు మంచినీటి కొళాయిలు డ్రైనేజీ వ్యవస్థలను వారే బాగు చేయించాలని కొండూరు పంచాయతీ వారు అంటున్నారని ఇలా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారే తప్ప గత వారం రోజుల నుండి ఇక్కడ మంచినీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఏ కొండూరు సచివాలయం అలాగే మత్రియ తండా పంచాయతీ సచివాలయం ఒకరిపై ఒకరు చెప్పడం సరి కాదని పంతాలు మాని వెంటనే కాలనీ వాసులకు మంచినీరు అందించాలని డేవిడ్ డిమాండ్ చేశారు. ఇక్కడ నివసిస్తున్న వారు మొత్తం రెక్కాడితే కానీ డొక్కాడని వ్యవసాయ కూలీలని కూలి పనికి వెళ్లకపోతే రోజు గడవదని తెలిపారు. సమస్యను పరిష్కరించకపోతే ఖాళీ బిందెలతో కాలనీలో నివసిస్తున్నటువంటి 60 కుటుంబాల వారితో కలిసి మండల అభివృద్ధి అధికారి కార్యాలయం చుట్టుముడతామని సమస్య పరిష్కరించే వరకు ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, భూక్య తిరుపతిరావు,దండగల శివ,బి.రాము, ఎం రాజు,బి నాగరాజు,టీ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ లేఔట్‌లపై చర్యలు తీసుకోండి

### కౌన్సిలర్ వట్టెం మనోహర్

**జగ్గయ్యపేట మార్చి 21 మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో ఎద్దేచ్చగా అక్రమ లేఅవుట్లను నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న మున్సిపల్ అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా అనేక వెంచర్లను వేసి ప్రభుత్వ అనుమతులు పొందకుండా యదేచ్చగా క్రయవిక్రయాలు జరపడం ద్వారా అమాయక ప్రజలను మోసగించడమే కాకుండా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతుందని ఆయన తెలిపారు. దీనిపై స్థానిక మున్సిపల్ శాఖ అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న అంతర్యం ఏమిటో అని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. అక్రమార్కులు ప్రభుత్వానికి ల్యాండ్ కన్వర్షన్ ఫీజు మున్సిపల్ శాఖకు కొంత స్థలాన్ని కేటాయించాల్సి ఉన్నప్పటికీ అలాంటి ప్రభుత్వ నిబంధనలన పాటించకుండా మున్సిపల్ శాఖ అధికారులతో లాలూచీపడి తమ అక్రమ వ్యాపారాలు ఎద్దేచ్చగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి చర్యల వలన ప్రభుత్వ ఆదాయనికి గండిపడటమే కాకుండా భవిష్యత్తులో ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని కనుక జిల్లా అధికారులు విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సర్వతముఖాభివృద్ధికి అధికారులు పాత్రే కీలకం..

### పంచాయతీ ఛాంపియన్స్



**జగ్గయ్యపేట రూరల్ మేజర్ న్యూస్:** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని తలపెట్టిన వికసిత్ పంచాయతీలో భాగంగా పంచాయతీ ఛాంపియన్స్ జగ్గయ్యపేట మండలం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నితిన్‌కి, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ తారాచంద్ కి గ్రామంలోని పలు సమస్యల మీద మెమరాండం ఇవ్వటం జరిగింది. ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ లో భాగంగా చేతిపంపులు మరమ్మత్తులు,కొత్తవి ఏర్పాటు చేయటం శానిటేషన్ లో భాగంగా సైడ్ కాలువ నిర్మాణం మురికి కాలువలు మురికి తీయటం, గ్రామాల్లో కుక్కలు కోతులు బెడద ఎక్కువగా ఉండటం పవర్ సప్లై లో భాగంగా వోల్టేజ్ ఉన్న ప్రాంతాలు, ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉన్న ప్రాంతాలు ఏర్పాటు చేయడం గురించి, అనేక సమస్యల గురించి వారికి వివరించడం జరిగింది. వారు కూడా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, గ్రామాల అభివృద్ధికి పంచాయతీ ఛాంపియన్స్ కీ రోలు పోషిస్తున్నారని అభినందించారు.

## పంచాయతీ ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాలు



**పమిడిముక్కల మార్చి 21 మేజర్ న్యూస్ :** స్వచ్ఛత - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల మండలంలోని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాలను ఉచితంగా చేపట్టారు. గ్రామపంచాయతీల పరిధిలో రోడ్ల పక్కన చెత్త, పిచ్చి మొక్కలను ప్రోక్లైన్ల ద్వారా తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా గ్రామ సర్పంచ్ ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. దీనిలో భాగంగా శుక్రవారం పమిడిముక్కల, కృష్ణాపురం, మంటాడ, కపిలేశ్వరపురం తదితర గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు జరిగాయి.

## పేద పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ



**జగ్గయ్యపేట మార్చి 21 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మెన్ కర్లపాటి కృష్ణమూర్తి పుణ్య తిధిని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ఆరు వేల రూపాయల విలువైన సామాగ్రిని అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రేయస్సు సిబ్బంది రాజశేఖర్, లక్ష్మీ తిరుపతమ్మ, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తలను వేర్వేరుగా అందించాలి

### చెత్తల నిర్వహణపై గృహిణులకు అవగాహన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గృహిణీ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, చెత్తల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని ఎంపీడీవో టి.విజయ సారథి కోరారు. మండల కేంద్రమైన గుడ్లవలేరు పంచాయతీ పరిధిలోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ ప్రక్రియను శుక్రవారం పరిశీలిస్తూ, ప్రతి ఇంట్లో రెండు డస్ట్ బిన్లు ఖచ్చితంగా నిర్వహించాలని, తడి చెత్త, పొడి చెత్తను ఎట్టి పరిస్థితుల్లో కలపకుండా వేరువేరుగా ఉంచి, చెత్తను సేకరించే పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని వివరించారు. తడి చెత్త, పొడి చెత్తలను విభజించడంపై నివాసితులకు అవగాహన కల్పించారు. అలాగే పారిశుద్ధ్య సిబ్బంది రెగ్యులర్ గా చెత్తను సేకరిస్తున్నారా, వారి పనితీరు ఎలా వుంది, పర్యవేక్షణ అధికారి, సిబ్బంది పనితీరులపైన విషయ సేకరణచేస్తూ, సంతృప్తికరమైన సమాధానం ప్రజలనుండి రావడంతో ఎంపిడిఓ సంతోషం వ్యక్తం చేస్తూ కార్యదర్శిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించి నిరసన



**జగ్గయ్యపేట మార్చి 21 మేజర్ న్యూస్ :** చింతలపూడి బార్ అసోసియేషన్ న్యాయవాది జి.వనిత పై అక్రమ దాడిని ఖండిస్తూ అదే విధంగా న్యాయవాది పట్ల పోలీసులు నిర్లక్ష్య ప్రవర్తనను నిరసిస్తూ పేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ 'న్యాయవాదుల రక్షణ చట్టం' అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, శ్రీనివాస్ గౌడ్, ఎం ఆంజనేయులు, కె.శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, కె.ప్రతాప రెడ్డి, కిషోర్, అశోక్, నరేష్, చిన్న గాంధీ, అంకమ్మ రాజు,బూడిద నరసింహారావు, భిక్షమయ్య, కరిసే రత్నబాబు,గురువుల రాజు, మహంతి, తదితరులు పాల్గొన్నారు.

## కొడాలిలో రూ 2,03,849లు ఇంటి పన్ను వసూలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొడాలి గ్రామ పంచాయితీ లోని ఇంటి పన్ను నూరు శాతం రూ 2, 03,849 లక్షలు వసూలు చేయడంతో గ్రామ సర్పంచ్ చలపాటి రాణి, ఉపసర్పంచ్ తుమ్మల శంకర్రావు ఈవో పి ఆర్ డి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సిహెచ్ వి ఎస్ నాగమణి, మహిళా పోలీసు నల్లూరి మాధురిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమెతోపాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ మట్ట తేజస్వి ని, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిరావు హత్య కేసులో నిజాలు నిగ్గు తేల్చండి



- రాజకీయ కోణంలో బురద జల్లే పనులు మానుకోవాలి
- నాలుగు నెలల క్రితం అదృశ్యమైన చిన్నారి ఉదంతం అసెంబ్లీలో ఎందుకు ప్రస్తావించలేదు
- రైతుల భాధలు మీకు గుర్తుకు రాలేదా?
- ఎథిక్స్ అంటే పార్టీలు మారడం.. మర్డర్లు చేయించడం కాదు
- ఎమ్మెల్యే మండలిపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డాక్టర్ శ్రీహరిరావు హత్యకేసులో నిజాలు నిగ్గు తేల్చాలే గానీ రాజకీయ కోణంలో బురద జల్లే పనులు మానుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు హితవు పలికారు. వైఎస్సార్సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత శాసనసభ సమావేశాల్లో డాక్టర్ శ్రీహరిరావు హత్యకేసును రాజకీయ లబ్ధికోసం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వాడుకోవాలని చూస్తున్నారని అన్నారు. గత శాసనసభలో ఈ విషయం గురించి ఆయన ప్రస్తావించగా సీబీసీఐడీకి కేసుని అప్పగించారని చెప్పారు. దీంతో ఈ కేసులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని నాతోపాటు అందరూ భావించారన్నారు. అదే కేసుని మళ్ళీ బుద్ధప్రసాద్ శాసనసభలో ప్రస్తావించడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని రమేష్ బాబు అన్నారు. ఈ కేసుని త్వరగా దర్యాప్తు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావిస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదని, కానీ ఆయన దర్యాప్తు సంస్థను ప్రక్కదారి పట్టించేలా శ్రీహరిరావు ఇంటి దగ్గర మా ఇల్లుఉండటాన్ని, డిఎస్పీ కార్యాలయం ప్రక్కన ఉందని, మీమిద్దరమూ పార్టనర్లు అనే విషయాన్ని పదేపదే ప్రస్తావించడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందన్నారు.

**నాలుగేళ్లు ఎందుకు ప్రస్తావించలేదు..** డాక్టర్ శ్రీహరిరావు హత్య జరిగిన తరువాత నాలుగేళ్ళు ఎక్కడా కేసు గురించి ప్రస్తావించని బుద్ధప్రసాద్ ఎన్నికల ముందు నుంచే ఈ కేసుపై మాట్లాడటంలోని ఆంతర్యం ఏమిటని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రశ్నించారు. శ్రీహరిరావు తనకు ఎంతో ఆప్తమిత్రుడని, తన వ్యాపార పార్టనర్ని, ఆయనతో తనకెంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రమేష్ బాబు చెప్పారు. అందుకే ఈ కేసుని త్వరగా తేల్చాలని గతంలో జిల్లా ఎస్పీలు, డీఎస్పీలను కలసి తాన తెచ్చినట్టు చెప్పారు. అవనిగడ్డలో పవన్ కళ్యాణ్ సభలో కొం 2/4 ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే కేసు తేల్చేస్తామని చెబితే తానూ సంతోషించానన్నారు. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఇద్దరూ కుట్ర చేసి రాజకీయ లబ్ధికోసం డ్రామాలు ఆడుతున్నారని సింహాద్రి విమర్శించారు. సీబీసీఐడి వేసినా, సీబీఐ వేసినా అన్నింటికీ తాను సిద్ధమేనని రాజకీయ డ్రామాలు ఆపి నిజాలు నిగ్గుతేల్చేలా చూడాలన్నారు.

**ఎథిక్స్ అంటే ఇవేనా..** ఎథిక్స్ కమిటీ ఛైర్మన్గా స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ను నియమించడం సంతోషమని సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. కానీ ఆయనకున్న ఎథిక్స్ తెలిస్తే అందరూ ఆశ్చర్య పోతారని ఆయన ఎద్దేవాచేశారు. ఎన్నికలకు ముందు పిల్లల పార్టీ, ఆరుశాతం ఓట్లున్న పార్టీలో ఎవరు చేరతారని జనసేనను తిట్టిన ఆయన వారం తిరక్కుండానే ఆ పార్టీలో చేరడం బుద్ధప్రసాద్ కు ఉన్న గొప్ప ఎథిక్స్ అన్నారు. ప్రముఖ న్యాయవాది తూమాటి రంగనాధ్ని చంపించినపుడు ఆయనకు ఎథిక్స్ ఉన్నాయని, మాజీ బీసీ నాయకుడు సైకం అర్జునరావుని పార్టీలో చేర్చుకుని మాజీ జెడ్పీటీసీ కన్నా జనార్ధనరావును చంపించినపుడు ఆయనకు ఎథిక్స్ ఉన్నాయని చెప్పారు. బయట అందరికీ సౌమ్యుడిలాగా, బుద్ధభగవాన్లాగా కనిపించే బుద్ధప్రసాద్ చేసేవన్నీ దుర్మార్గపు పనులు కుట్రలేనని అన్నారు.

**కుటుంబ సభ్యుల దోపిడీని దారి మళ్లించేందుకే..** తొమ్మిది నెలల పాటు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కుటుంబ సభ్యులు సాగిస్తున్న దోపిడీని దారి మళ్ళించేందుకే శ్రీహరిరావు హత్య కేసుని రాజకీయంగా వాడుకుంటున్నారని సింహాద్రి చెప్పారు. మూడు నెలల క్రితం లంకమ్మ మాన్యంలో అదృశ్యమైన మూడేళ్ళ చిన్నారి ఉదంతాన్ని ఎందుకు అసెంబ్లీలో ప్రస్తావించలేదు అని సింహాద్రి రమేష్ బాబు బుద్ధప్రసాద్ ని ప్రశ్నించారు. ధాన్యంకు ధరలేక, పండించిన కూరగాయలను కొనేవారు లేక రైతులు పడుతున్న ఇబ్బందులు మీకు కనబడలేదా అన్నారు. దీవుల ప్రజల ఇబ్బందులను కడతేర్చేందుకు గత ప్రభుత్వంలో ఎదురుమొండి వారధి కోసం రూ.109 కోట్లు మంజూరు చేయించామని ఆ పనులు ప్రారంభించడం ఆయనకు ఇష్టం లేదని అందుకే ప్రధానమైన ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ఆయనకు మాటలు రావన్నారు. అవనిగడ్డ కోడూరు రోడ్లని ఎందుకు వేయించలేక పోతున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. రాజకీయ ప్రాబల్యం కోసం కాకుండా శ్రీహరిరావు హత్యకేసు, చిన్నారి మిస్సింగ్ కేసులను ఛేదించేలా చర్యలు తీసుకోవాలని సింహాద్రి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్, ఎంపీటీసీ తోట గణేష్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నజీర్ బాషా పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వసంత



**రెడ్డిగూడెం, మార్చి 21, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 15 మందికి, రూ. 8,79,393/- మంజూరైన ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో రెడ్డిగూడెంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చెక్కులను, వీటితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిన సందేశ పత్రాలను శుక్రవారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లబ్ధిదారులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ లీడర్ అని చిన్నభిన్నం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నారని అన్నారు.ఎన్.ఎస్.పి మూడవ జోన్ పరిధిలోని టెయిల్ ఎండ్ లో మన ఆయకట్టు ఉందన్నారు. మనకు వాటా ప్రకారం రావాల్సిన సాగర్ జలాలు కూడా ఎగువ నుంచి విడుదల చేయలేదన్నారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి అయితేనే ఇక్కడి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అప్పటివరకు నీటి సౌలభ్యతను బట్టి వరితో పాటు, ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యావ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేసి నాణ్యతతో కూడిన విద్యను అందించడానికి మంత్రి నారా లోకేష్ తగు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదల బిడ్డలు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా తీర్చిదిద్దడానికి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మే నెలలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించడానికి కృషి చేసిన కూటమి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందుకున్న లబ్దిదారులు సీఎం చంద్రబాబు నాయుడుకి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, నాదెళ్ళ చెన్నకేశవరావు (కేసిబాబు), జానలపాటి వేణుగోపాలరెడ్డి, చేబ్రోలు రాజు, బెల్లంకొండ రాజా, పాలంకి మురళి మోహన్ రెడ్డి, శ్రీరాంపురం సర్పంచ్ శ్రీనివాసరావు, రెడ్డిగూడెం ఉప సర్పంచ్ కొండపల్లి బాబు, రాయుడు వెంకటేశ్వరరావు, కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, ఉయ్యూరు సుబ్బారెడ్డి, రెడ్డిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు పోతురాజు బాలకృష్ణ,మల్లాది పోతురాజు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెలకుర్రు కేసు కొట్టివేత

### కృష్ణాజిల్లా ఫోక్సో కోర్టు తీర్పు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో 2019లో నమోదైన నెలకుర్రు పోక్సో కేసులో నిందితుడి పై నేరంరుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ కృష్ణాజిల్లా పొక్సో కోర్టు న్యాయమూర్తి గాజుల వెంకటేశ్వర్లు శుక్రవారం తీర్పు చెప్పారు.నెలకుర్రు గ్రామానికి చెందిన మైనర్ బాలికపై పోలాటితిప్ప గ్రామానికి చెందిన మోకా పరిశుద్ధ బాబు(25) అనే వ్యక్తి కిడ్నాప్ చేసి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు పై బందరు తాలూకా పోలీస్ స్టేషన్లో ఐపిసి 363 సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ 144 /2019గా కేసు నమోదు అయింది. అప్పటి తాలూకా ఎస్సై ఎన్.ఎల్.ఎన్ మూర్తి 11 మంది సాక్షులతో కేసు దాఖలు చేశారు. కేసు విచారణలో నిందితుడిపై తగిన సాక్ష్యాధారాలు లేకపోవడంతో నేర నిరూపణ చేయడంలో ప్రాసిక్యూషన్ విఫలం కావడంతో కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితుడి తరపున లంకిశెట్టి బాలాజీ, మద్దాల సువర్ణ రాజు, కమ్మిలి విజయ్ కుమార్ న్యాయవాదులుగా వ్యవహరించారు.

# సురక్షిత తీరం- సమృద్ధి భారత్ లక్ష్యంగా సైకిల్ ర్యాలీ అభినందనీయం







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశ శాంతి భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వారు సురక్షిత తీరం- సమృద్ధి భారత్ లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో (సిఐఎస్ఎఫ్) సముద్ర తీర సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ అదనపు పోలీసు అధికారి సత్యనారాయణ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. అంతకుమునుపు ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ ఎఫ్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావం ప్రశంసనీయమన్నారు. తదుపరి వారితో కలిసి ఫోటో దిగారు. ఈ ర్యాలీ చీరాల,ఒంగోలు, కావలి, నాయుడుపేట సముద్ర తీర ప్రాంతాల మీదుగా తమిళనాడులోని కన్యాకుమారికి చేరుకోనుంది. సైకిల్ ర్యాలీలో 50 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కలసి జిల్లా కలెక్టర్, అదనపు ఎస్పి నగరంలో మూడు స్తంభాల సెంటర్ వరకు సైకిల్ తొక్కుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సిఐఎస్ ఎఫ్ దేశం నలుమూలల అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు.దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని కొనియాడారు. సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశభద్రత, సమైక్యతను పెంపొందించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ ర్యాలీ కోల్కతా నుండి మొదలై తమిళనాడులోని కన్యాకుమారి వరకు సముద్ర తీర ప్రాంతాల్లో సాగుతుందన్నారు. దేశంలో మహోన్నత లక్ష్యంతో సిఐఎస్ఎఫ్ 6 వేల కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా సైకిల్ ర్యాలీ కృష్ణాజిల్లా మచిలీపట్నం చేరుకుందన్నారు. జిల్లాలో 111 కిలోమీటర్ల మేరకు సైకిల్ తొక్కుతూ చీరాలకు చేరుకుంటారన్నారు. సముద్రతీరం సురక్షితంగా ఉంటే దేశం కూడా భద్రంగా ఉంటుందన్నారు. సముద్రతీరాన్ని రక్షించడం సిఐఎస్ఎఫ్ ఒకరిదే బాధ్యత కాదని, ప్రజలందరి బాధ్యత కూడా ఉందన్నారు.

సముద్రతీరంలో ఏమైనా చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పుడు, ఇతర ఇంటిలిజెంట్ సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలు భద్రత సిబ్బందికి తెలియజేయడం వలన రాబోయే ముప్పును అరికట్టవచ్చు న్నారు. ప్రజల సహకారంతోనే ప్రభుత్వం ముందడుగు వేయడానికి వీలుంద న్నారు. ప్రజలను భాగస్వామ్యులుగా చేయాలనే ఉద్దేశంతో సిఐఎస్ ఎఫ్ బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ ర్యాలీ ప్రజల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్లు వినీత్ కుమార్ ప్రభాకర్, హృషబ్ దేవాంగన్, అసిస్టెంట్ కమాండెంట్ అరవింద్ శర్మ పలువురు సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## యువత పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### మచిలీపట్నంలో ఎంఎస్ఎంఈ యూనిట్‌ని సందర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పియంజెఈపి) కింద స్థానిక పోర్టు రోడ్డులో ఏర్పాటు యంయస్ యంఇ యూనిట్ ఓంకార్ డిజిటల్ ఫ్లెక్స్ బ్యానర్స్ ను మంత్రి రవీంద్ర సందర్శించారు. యూనిట్ లబ్దిదారు డైన వన్నెంరెడ్డి దుర్గాప్రసాద్ ను అభినందించారు.ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి ఇటువంటి యూనిట్‌ల ద్వారా లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు (వెంకన్న), పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్. వెంకట్రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డా. పట్టాభి రోడ్డు బ్రాంచ్ మేనేజర్ కె సురేష్,, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 న హుండీ లెక్కింపు

**జగ్గయ్యపేట మార్చి 21 మేజర్ న్యూస్ :** మండలంలోని వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో ఈనెల 26న దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో హుండి లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరు సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త మండలి వెలగపూడి ఇందిరా దత్తు పాల్గొంటారని వారు తెలిపారు.

## ఎరువులు, పురుగుమందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ ఎన్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారిని డి. హారిక లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. డీలర్లకు పలు సూచనలు చేశారు. స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని ఈ పాస్ మిషన్ బ్యాలెన్స్, గోడౌన్ బ్యాలెన్స్ కు సరిపోవాలని అలాగే ఫారం- ,ఫారం జి 3 పీసీ లు కలిగిన ఎరువులు పురుగుమందులు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు పురుగుమందులు అందుబాటులో ఉండేలా చూడాలని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. డీలర్లు విధిగా వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలను తప్పకుండా పాటించాలన్నారు.

## గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం నైపుణ్యం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక గుడ్లవల్లేరులోని వి.వి.ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల యందు జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ గుడివాడ వారి సౌజన్యంతో కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శుక్రవారం నిర్వహించారు. శిక్షణ జేసీఐ సెక్రటరీ జెసికె మోనిష్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ జెసి అన్నం చిన్న వీరస్వామి, ప్రెసిడెంట్ జె సి హెచ్ జి ఎఫ్ లక్కీ జైన్, ట్రైనర్ జె ఎఫ్ ఎస్ కృష్ణ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత, వృత్తి రంగాలలో విజయం సాధించడానికి అవసరమైన కమ్యూనికేషన్ సమర్థత, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి గల సూచనలను సలహాలను అందించారు. విద్యార్థులకు తమ బలాలను బలహీనతలను తెలుసుకునే కొన్ని ఆక్టివిటీస్‌ను చేయించారు. అలాగే విద్యార్థులకు ఒక విషయాన్ని వ్యక్తపరచడంలో భాష ఎంత ప్రాముఖ్యత వ్యవహరిస్తుందో ముఖ కవళికలు హావభావాలు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాయని తెలిపారు.

ఎదురయ్యే ప్రతి పరిస్థితి నుంచి మంచి విషయం నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులకు లక్ష్యం ఎలా నిర్దేశించుకోవాలి దానిని ఎలా చేరుకో వాలి సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకో వాలి అనే అంశాలపై సూచనలను అందించారు. అతిథులను మెమెంటో బహుకరించి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు ప్రతినిధి డాక్టర్ టి బాలకృష్ణ అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి డాక్టర్ పి.రవిష డాక్టర్ టి ప్రశాంతి బి సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ వినియోగదారులకు చల్లటి తాగునీరు




**నందిగామ, మార్చి 21, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు బజార్‌లో తీవ్రమైన ఎండలు దృష్ట్యా ఎస్టేట్ ఆఫీసర్ రవి కుమార్ సూచనల మేరకు వినియోగదారులకు చల్లని మంచి నీరును పంపిణీ చేయు చలివేంద్రం ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రవి కుమార్, రైతు బజార్ సిబ్బంది, రైతులు, పాల్గొని వినియోగదారులకు కూలింగ్ వాటర్ పంపిణీ చేశారు. ఈవో రవి తీసుకున్న మంచి నిర్ణయానికి పలువురు వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు.

## గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో డస్ట్ బిన్‌ల పంపిణీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయతీలో పెద్ద కానూరులో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో డస్ట్ బిన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రదీపాదించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలందరికి తడి చెత్త, పొడి చెత్త వేయుటకు డస్ట్ బిన్లు పంపిణీ చేశారు. గోపు సత్యనారాయణ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తపై ఇంటిం టికి తిరిగి అవగాహన కల్పించారు. చెత్తను డస్ట్‌బిన్‌లో వేయాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించాలన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ దివి మహేష్, ఏడుకొండలు, రాము, మోకా వెంకన్న,మోపిదేవి కృష్ణ, గమిడి ఇమాన్యూవల్, పంచాయితీ సెక్రటరీ, వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జనసేన ఇంచార్జ్ బండి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని వలంద పాలెం 3.వ డివిజన్ రంగా బొమ్మ వద్ద జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ ఉచా చంటి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బండి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. చలివేంద్రాలను తొలిగా ఏర్పాటు చేసిన మహానీయుడు వంగవీటి మోహన రంగా అని వారి విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థలుమానవతావాదులు రహదారుల వెంట ప్రయాణికులకు పాదచారులకు వాహనదారులకు త్రాగునీరు అందుబాటు కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి త్రాగునీరును అందుబాటులో ఉంచాలని తెలిపారువేసవిని దృష్టిలో పెట్టుకుని పశు పక్షాదులకు నీటిని అందించి కాపాడుకోవాలని, రానున్న వేసవి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వృద్ధులు చిన్న పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డం రాజు, వంపుగడవల చౌదరి, వడ్డీ చిరంజీవి, గంటాసురేష్, పొన్నూరు శేఖర్, ఉడు ముల బుజ్జి,కోటి,తోటరాజేష్, బండి కరుణాకర్, మూడో డివిజన్ జనసేన బిజెపి టిడిపి నాయకులు రంగా అభిమానులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**పమిడిముక్కల మార్చి 21 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండల పరిధిలోని కృష్ణాపురం సబ్ స్టేషన్ లో నూతన పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేస్తున్న కారణంగా ఈ నెల 22వ తేదీ శనివారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఇ బి.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని కృష్ణాపురం, చోరగుడి, అలినఖిపాలెం, పెనుమత్స, గోపాలకృష్ణాపురం, ముసలినాయకుని పాలెం, గౌడపాలెం, ఐనపూరు, కూడేరు, శ్రీరంగపురం, లంకపల్లి, నమ్మితాలగుంట, అప్పారావుపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కావున విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ వర్గీకరణ పట్ల ఎంఆర్ పిఎస్ హర్షం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : పోరాటపటిమతో ఎస్సీ వర్గీకరణ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్లులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి శుక్రవారం మందాకృష్ణ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించింది. ఎంఆర్ పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం. కమల నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు కొడాలి సుధాకర్, వైఎస్సార్ నాయకులు పోస్టల్ రాజు, మాజీ సర్పంచ్ కె.సాగర్ బాబు, జయరాజు, మహేష్, మెషక్, పరమానందం, ఎస్తేరమ్మ, జ్యోతి, నాని, శాంత, కుమారి తదితరులు పాల్గొని మందాకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐ లవ్ మైలవరం లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే వసంత




**పంచాయితీ కార్మికులకు చెత్త తరలించే రిక్షాల అందజేత**

జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరంలో వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ మైలవరం లోగోను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. అనంతరం పంచాయితీ కార్మికులకు చెత్తను తరలించే రిక్షాలను అందజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి



జగ్గయ్యపేట మార్చి 21 మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ ఆధునీకరణలో భాగంగా సొంత భూమి కలిగిన రైతులు తప్పని సరిగా రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టె రైతుల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు భవాని తెలిపారు. శుక్రవారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట లో ఉన్న రైతు సేవ కేంద్రంలో రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత భూమి కలిగిన రైతులు తమ సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో వారి పంట నమోదు వివరాలను నమోదు చేసుకొని తమ సిబ్బందికి సహకరించాలని కోరారు. తప్పనిసరిగా రైతులు పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం 73% రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం జరిగిందని మిగతావారు కూడా తప్పనిసరిగా వారి వివరాలను రైతు సవ కేంద్రంలో నమోదు చేసుకుని ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి వి. వరలక్ష్మి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు మేజర్ న్యూస్: మండలంలోని కీర్తిరాయునిగూడెం గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు కొలుసు యశ్వంత్ కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారంకీర్తిరాయునిగూడెం గ్రామంలోని నివాసానికి విచ్చేశారు. యశ్వంత్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల లక్ష్యాలను, దాతల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలి



**మైలవరంలో లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన.**

**రూ.3.90 కోట్ల పీఎం ఉషా నిధులు మంజూరు**



జి.కొండూరు మేజర్ న్యూస్ : తల్లిదండ్రుల లక్ష్యాలకు, దాతలు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 3.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు కి ఎన్.సి.సి క్యాడెట్లు ఘనంగా స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో దాతలు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. మైలవరంలో 1984 లో బీసీ బాలికల వసతి గృహానికి అప్పట్లో తన తండ్రి, మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరావు శంకుస్థాపన చేశారని మళ్ళీ ఇప్పుడు తాజాగా బాలికల వసతి గృహ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. ఈ భవన నిర్మాణానికి కూడా త్వరలోనే తన శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు. దీనికి నిధులు కేటాయించిన మంత్రి నారా లోకేష్‌కి, మంత్రి బాల వీరాంజనేయ స్వామికి, సీఎం చంద్రబాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం ప్రాంతంలో ఉన్న బిడ్డలందరూ బాగా చదువుకోవాలనే దృఢమైన సంకల్పంతో లకిరెడ్డి హనిమిరెడ్డి, రూపాయి, రూపాయి పోగు చేసి కష్టపడి సంపాదించి, ఇక్కడ విద్యాభివృద్ధికి ఖర్చు పెడుతున్నారని దాత లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థిని, విద్యార్థులపై ఉందన్నారు. విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న లక్ష్యం కోసం, కష్టపడి చదువుకోవాలన్నారు. మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ఇళ్ల రవిని అభినందిం చారు. ఆయన సేవలు ఇక్కడే కొనసాగించడానికి తన వంతు ప్రయత్నిస్తానన్నారు. అలానే కళాశాల మైదానంలో అడ్డుగా ఉన్న విద్యుత్తు లైన్ మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## మహిళా చట్టాల పట్ల అవగాహన అవసరం

**కళాశాల విద్యార్థినిలకు సూచనలు ఇచ్చిన సివిల్ జడ్జి వాసుదేవ్**

పామర్రు మార్చి 21 మేజర్ న్యూస్ : మహిళలు తమ కోసం ఏర్పాటుచేసిన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని గుడివాడ ప్రిన్సిపల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి యస్. వాసుదేవ్ పేర్కొన్నారు. పామర్రు లోని తమ్మా కోటంరెడ్డి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం బాలికలపై జరుగుతున్న నేరాలు, వాటిని ఎదుర్కొనే విధానం, నివారించే ప్రయత్నం వంటి అంశాలను ఆయన క్షుణ్ణంగా కళాశాల విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.శుభాకర్, స్థానిక ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ మండల డిప్యూటీ తహసిల్దార్ సిహెచ్.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జడ్జి వాసుదేవ్ బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ సౌకర్యాలను పరిశీలించారు. హాస్టల్ సంక్షేమ అధికారిణి శివలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అధ్వానంగా అమరవరం రోడ్డు



కంచికచర్ల మార్చి 21 మేజర్ న్యూస్ : మండలంలోని ఎస్ అమరవరం గ్రామానికి వెళ్లాలంటే గ్రామస్తులకు నరకం కనపడుతుంది. సంవత్సరాలు గడుస్తున్న ఈ రోడ్డును పట్టించుకునే నాధుడు కరువయ్యాడని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంచికచర్ల సర్వీస్ రోడ్ నుండి పక్కకు వెళ్లే రోడ్డు అమరవరం రోడ్డుగా పేరెన్నిక కలిగినది. ఈ రోడ్డు మార్గాన మొగులూరు వెళ్లేందుకు కూడా సులువుమార్గం కలదు. మొగులూరు క్రాస్ రోడ్డు వరకు ఈ రోడ్డు మార్గం బాగానే ఉంది. అక్కడ నుండి మూడు కిలోమీటర్లు రహదారి అధ్వానంగా మారింది. రోడ్డు వేసేందుకు అధికారులు సెక్షన్ చేసి నెలలు గడుస్తున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ సమరం చిన్న గ్రామం కావడంతో నిత్యం ప్రతి పనికి మండల కేంద్రానికి గ్రామస్తులు రావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో అయితే ఏమాత్రం ఆదమరిచిన వాహనదారులు ప్రమాదాలకు గురికావాల్సిందే.. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నాయకులు అమరవరం రోడ్డు త్వరితగతిన మరమ్మతులు చేయాలని గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం మండలంలోని 16 మందికి రూ.6,78,296లు మంజూరయ్యాయి. జి.కొండూరు మండలంలోని 25 మందికి రూ.8,43,054లు మంజూరయ్యాయి. వీటితో పాటు మరో 6 గురికి రూ.18.50 లక్షల ఎల్.ఓ.సిలు మంజూరయ్యాయి. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఈ సొమ్మును మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. వీటితోపాటు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న సాయంతో తమకు మరింత భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వానపాములు తయారీ, వాటి ఉపయోగం పై శిక్షణ



ఘంటసాల, మేజర్ న్యూస్ : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల లో వానపాముల తయారీ వాటి ఉపయోగంపై సమన్వయకర్త డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో శిక్షణ శుక్రవారం నిర్వహించారు. రైతులు రసాయన ఎరువుల పై ఆధార పడడం తో మనకి మేలు చేసే సూక్ష్మ జీవులు, వానపాములు అంతరించిపోతున్నాయన్నారు. నేల ఆరోగ్యం పరిసరాల కాలుష్య నివారణకు వర్మి కంపోస్ట్ ఎరువు అత్యంత ఉపయోగకమైనదన్నారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. యం. వెంకట లక్ష్మి మాట్లాడుతూ సహజ వాతావరణంలో ఒకప్పుడు నేలలో విరివిగా కనిపించే వానపాములు నేడు కనుమరుగై పోయాయని. ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరిపిన పరిశోధన వల్ల భూసార పెరుగుదల, నాణ్యమైన పంట, మొక్కకు చీడపీడలను తట్టుకునే శక్తి, నేల ఆరోగ్యంగా ఉండాలంటే వర్మి కంపోస్ట్ ఎరువు అత్యంత ఉపయోగకమైనదని దానిని తయారు చేసే విధానాన్ని వివరించారు. శాస్త్రవేత్తలు డా. వి. మంజువాణి, డా. కే.రేవతి, డా. బి. నవీన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐ.సి.ఆర్.పి, ఎల్-1, ఎల్-2, యమ్.టి పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

## ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎమ్ శోభారాణి



**జగ్గయ్యపేటమార్చి 21 మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమని జగ్గయ్యపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మైలబత్తుల శోభారాణి అన్నారు. మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో గ్రామ సచివాలయంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నేపాగ సుందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ శోభారాణి మాట్లాడుతూ ప్రో నోటు కేసులో అప్పు తీసుకునే వ్యక్తి ఖాళీ నోటును పూర్తిగా పూర్తి చేసిన తర్వాతనే డబ్బులు తీసుకొని సంతకం చేయాలని అన్నారు. ఖాళీ నోట్లు పై సంతకాలు చేస్తే ఇరుకును పడతారని తెలిపారు. ప్రతి ఇంట్లో మోటార్ సైకిల్ నేడు ఉంటున్నాయని ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకి వాహనాలు నడపకూడదని వాహనం ఇచ్చిన తండ్రిపై నడిపిన వాహనదారుడుపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై ఎటువంటి లైంగిక అఘాయిత్యాలు వంటివి జరిగితే వారిపై ఫోక్సో కేసు నమోదు అవుతుందని ఈ కేసు ప్రకారం 25 సంవత్సరాలు జైలు శిక్ష లేదా జీవిత ఖైదు వంటివి శిక్ష పడుతుంది అని అన్నారు పిల్లలకు వివాహాలు చేయరాదని అటువంటి వివాహాలు చేసినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు గ్రామీణ ప్రాంతంలో పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు గ్రామీణ ప్రాంతంలోని క్షణికావేశంలో చేసినటువంటి తప్పులు వలన కోర్టులు చుట్టూ తిరిగి కాలం డబ్బు ఖర్చు అవుతుందని అలా కాకుండా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే లోక అదాలత్తులలో ఆ కేసులను రాజీవ్ చేసుకోవచ్చని తద్వారా కాలం డబ్బు ఆదా అవుతుందన్నారు. అనంతరం మేజిస్ట్రేట్ శోభారాణి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరావులను గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి ఎల్ నరసింహారావు, గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు న్యాయవాదులు జుజ్జువరపు వెంకటరావు, కరిసే రత్నబాబు, జుజ్జువరపు అశోక్ కుమార్, రత్నబాబు, గ్రామ పెద్దలు పుట్టం అనంతరాములు, మద్దుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే వసంత




**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భవన్ విజయవాడ పార్లమెంట్ సభ్యుని వారి కార్యాలయంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం సాయంత్రం పాల్గొన్నారు. శుభప్రదమైన రంజాన్ పవిత్ర మాసంలో ఇస్లాం విధిగా వేకువజామునకు ముందే ఉపవాస దీక్ష చేపడతారు. ప్రవక్త మొహమ్మద్ ఆచరణను పాటించి నియమ నిబద్ధతగా అల్లాహ్ ను ఆరాధించి దీక్షను విరమించే సమయమే ఇఫ్తార్ సమయం. 'ఓ అల్లాహ్, నీ కోసమే నేను ఉపవాసం ఉన్నాను నా మీద విశ్వాసం నమ్మకం ఉంచాను నీవు అనుగ్రహించిన అన్నపానీయాలతో ఉపవాసం విరమిస్తున్నాను. అని చేసే దుఆకు అల్లాహ్ అంగీకారం లభిస్తుంది. తదుపరి కుటుంబ సమేతంగా కాని, సామూహికంగా మసీదుల్లో కాని ఇఫ్తార్ భోజనం చేస్తారు. రోజా సమయానికి అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లాలోని సహచర శాసనసభ్యులతో కలసి శుక్రవారం నాటి ఉపవాస దీక్షను విరమింప చేశారు. ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ గేమర్లకు గోల్డెన్ చాన్స్

**● ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం ● రూ. 10 లక్షల భారీ పారితోషికం**

**గుంటూరు, మార్చి 21, మేజర్ న్యూస్ :** యువ గేమర్లకు ఇది గోల్డన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్‌ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ నాయకత్వ బృందంతో కలిసి పని చేస్తూ.. గేమింగ్ కమ్యూనిటీతో అనుసంధానం చేసి గేమ్‌ప్లే, గేమింగ్ స్టైల్, ప్రదర్శన, గేమ్ విశ్లేషణలపై విలువైన సమాచారాన్ని పంచుకునే అవకాశం పొందుతారన్నారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమాన్‌లు ఐక్యూ అధికారిక వెబ్‌సైట్ (www.iqoo.com/in/activity/cgo) ద్వారా మార్చి 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భారతదేశ గేమింగ్ కమ్యూనిటీ శక్తిని నమ్ముతున్నామన్నారు. మా గత సీజీఓకు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. మా కమ్యూనిటీ నుంచి అనేక అభ్యర్థనలు వచ్చిన తర్వాత దీన్ని తిరిగి ప్రారంభించాల్సిందేనని నిశ్చయించామన్నారు. ఐక్యూలో యువ గేమింగ్ అభిమాన్‌లను ఈస్పోర్ట్స్ పరిశ్రమలో ప్రవేశించేలా చేయడానికి, భారతదేశంలో మొబైల్ గేమింగ్ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సీజీఓ ప్రోగ్రామ్ ద్వారా తమ అభిరుచిని వృత్తిగా మార్చుకునే అవకాశాలు అందిస్తూ, మా గేమింగ్ విజన్‌లో భాగస్వామ్యం కల్పిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో గేమింగ్ వేగంగా విస్తరిస్తుందన్నారు. ఐక్యూ సీజీఓ 2.0తో గేమింగ్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉందన్నారు. భారతదేశంలోని గేమర్ల సంఖ్య 2018 నుంచి 2024 వరకు ఏడాదికి 14.6 శాతం పెరుగుదల నమోదు చేసుకుందన్నారు. ఐఎంఏఆర్సీ నివేదిక ప్రకారం.. 2024 నాటికి భారతదేశంలో గేమర్ల సంఖ్య సుమారు 48 కోట్లకు చేరుకుందన్నారు. 2023లో ఈ సంఖ్య 43.9 కోట్లు గా ఉందన్నారు.

ఈ సీజీఓ ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న గేమింగ్ కమ్యూనిటీతో మరింత అనుసంధానం కల్పించడంతో పాటు గేమింగ్ వినూత్నతను ప్రోత్సహించి, యువ గేమింగ్ అభిమానులకు భారతదేశ మొబైల్ గేమింగ్ భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఐక్యూ ఇటీవల భారతదేశంలోని టాప్ సెవెన్ గేమింగ్ స్టార్లు.. ద్యా నమో గేమింగ్, గేమర్ ఫ్లీట్, మోర్టల్, పాయల్ గేమింగ్, స్కౌట్, శ్రీమన్ లెజెం డ్, అన్ గ్రాడ్యుయేట్ గేమర్ లతో కలిసి మొబైల్ గేమింగ్‌లో అతిపెద్ద కో-క్రియేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రముఖ గేమర్లు ఐక్యూ గేమింగ్ స్మార్ట్‌ఫోన్‌లను పరీక్షించి, రియల్-టైమ్ ఫీడ్‌బ్యాక్ అందిస్తూ, ఈ డివైస్‌లను ప్రామాణీకరిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 2024లో ఐక్యూ 6 టాప్ బీజీఎంఐ ఈస్పోర్ట్స్ టీమ్‌లు, 100కి పైగా గేమర్లతో భాగస్వామ్యం ఏర్పరచుకుని, భారతదేశంలో ఈస్పోర్ట్స్ విప్లవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని తెలిపారు.

## కోడూరు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే చర్యలు తప్పవు**

**గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి**

**కోడూరు సబ్ ఇన్ స్పెక్టర్ కే.చాణుక్య**

**కోడూరు మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఎస్ ఐ కే చాణిక్య తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో పోలీస్ ఉన్నత అధికారులు ఆదేశా లకు అనుగుణంగా ఎస్ ఐ కే చాణుక్య మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గ్రామీ ణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు తీర్థయాత్రలకు పుణ్యక్షేత్రాలు దర్శనాలకు వెళ్లేటప్పుడు తమ గృహాలు ఉన్నటువంటి విలువైన వస్తువులను జాగ్రత్తపరు పరుచుకోవాలని ప్రత్యేకంగా సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో కానీ కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లు ఉంటే ముందస్తుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు తమ గ్రామాల్లోని ఉన్నటువంటి వస్తువులను తీర్థయాత్రలకు వెళ్లేటప్పుడు సక్రమమైన ప్రదేశాల్లో భద్రపరచుకోవాలి అధిక ఉష్ణోగ్రతలు ప్రభావంతో గృహాల ఆవరణలో నిద్రించే సమయంలోనూ పలుజాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు

## క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కరించిన ఎంపీడీవో సుబ్బారావు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల గ్రామ పంచాయతీలో పెదగూడెంలో తాగటానికి నీళ్లు రావడం లేదని పెద్దగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి సుధాకర్, కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే ఎంపీడీవో డి సుబ్బారావు నీటి సమస్యపై పిర్యాదు చేసిన పిర్యాదు దారుడు కొల్లూరు సుధాకర్‌తో కలిసి పెద్దగూడెంలో క్షేత్రస్థాయిలో నీటి సమస్యను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలు పంచాయతీ కార్యదర్శి టి జయలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్నేహకు జారి చేశారు. త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీవో పంచాయతీ సిబ్బంది అర్జీ దారు తో వివరించగా సంతృప్తి చెంది ఉన్నారని ఎంపీడీవో డి సుబ్బారావు పేర్కొన్నారు.

## నిరుపేదల కనీస అవసరాలు తీర్చడానికి పి4 సర్వే



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిటుర్పు గ్రామపంచాయతీలో పీ4 సర్వే పై గ్రామసభ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, కార్యదర్శి నెమలి కంటి శ్రీలక్ష్మికృష్ణవేణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలించడంతోపాటు పేదవాడి కనీస అవసరాలు తీర్చడానికి ఈ పి4 సర్వే ఎంతో ఉపయోగపడుతుందని ఈ సర్వే ప్రభుత్వం నిర్వహించటం హర్షణీయమన్నారు. గ్రామాలే పట్టణాలకు పట్టుకొమ్మలని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామస్థాయి నుంచి చేయటం ఎంతో అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి శ్రీలక్ష్మి కృష్ణవేణి మాట్లాడుతూ పేదవాడు కనీస అవసరాలు తీర్చడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు సర్వే వేగవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శివకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమ్ స్కూల్‌కు జె.ఎస్.కె.ఎస్ ఆల్ ఇండియా 2025 ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పతకాలు



**గుడివాడ, మేజర్ న్యూస్ :** మార్చి 16న మచిలీపట్నం లోని పోలీస్ ఫంక్షన్ ఫ్లా జాలో జె.ఎస్.కె.ఎస్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 జరిగినవి. అందులో గుడివాడకు చెందిన గౌతమ్ స్కూల్ విద్యార్థులు మన మైన ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. 14 సం.ల లోపు బాలుర, బాలికల వ్యక్తిగత కటా విభాగములో బి.అఖిల్ కార్తికేయ, బి.చాతుర్య, కె.దీపక్ కృష్ణ సాయి లు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. అలాగే 11 సం.ల లోపు బాలికల వ్యక్తిగత కరాటే విభాగములో ఎల్. పార్వతి ప్రధమ స్థానం, 10 సం.ల లోపు బాలుర, బాలికల వ్యక్తిగత కరాటే విభాగంలో వై.కీర్తి వర్షిణి, కె. వేదశ్రీ నాగేంద్ర కుమార్, టి. శాన్వి లు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థు లను, కోచ్ ఎన్. వెంకటేశ్వరరావు లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతిలు అభినందించారు.

# ప్రజల క్షేమం, నగరాభివృద్ధి ప్రధాన లక్ష్యం




## నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల క్షేమం, నగరాభివృద్ధే లక్ష్యం అని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 2024 -25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ముఖ్యాంశాలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 40.9 కోట్లు తో 47.46కి సీసీ రోడ్లను, బీటీ రోడ్లు 6.80 కోట్ల రూపాయలుతో 4.33 కి మీ వేశారని, 15 ఫైనాన్స్ కమీషన్ లో గాలి నాణ్యతని మెరుగుపరచడం కోసం 24.91కి.మీ మేర 17 కోట్లు ఆమోదించారని, కొండ ప్రాంతంలో మెట్లు, ల్యాండింగ్, ట్రాంప్ లు కి 2.95 కోట్లతో పనులు పూర్తి చేశారని, 40వ డివిజన్లో 1500 కెఎల్ కెపాసిటీ గల రిజర్వాయర్నీ 3.30 కోట్లతో పూర్తి చేశారని, వేసవిలో తాగునీరు అందించే విధంగా రిజర్వాయర్ నీ పూర్తి చేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చారని, 46వ డివిజన్లో 500కెఎల్ కెపాసిటీ గల రిజర్వాయర్ 90%పనులు పూర్తి చేశారని తెలిపారు. 8.32 కోట్ల తో గద్దె వెంకట్రామయ్య నగర్ నుండి నందమూరి నగర్ వరకు 1500కెఎల్ కెపాసిటీ రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టారని, 15వ డివిజన్లో రామ లింగేశ్వర నగర్ లో 4 కోట్లతో 1500కెఎల్ కెపాసిటీ రిజర్వాయర్ నిర్మించారని, ఇప్పటికే 90% పనులు పూర్తి అయ్యాయని, క్రీస్తురాజుపురం కొండ ప్రాంతంలో 4కోట్లతో 200 కెనాల్ కెపాసిటీ జిఎల్యస్ఆర్ త్వరలోనే పూర్తి చేస్తారని, అమృత్లో 83.74 కోట్లతో 18.64 కిమీ నీటి సరఫరా కోసం రెహమాన్ పార్క్లో, గుణదల కార్మెల్ నగర్లోన,మున్సిపల్ ఎం ప్లాయీస్ లేఔట్లో 4 రిజర్వాయర్లు కట్టారని, 45 యంయల్టి ఫిల్ట్రేషన్ పనులు పురోభివృద్ధిలో ఉన్నాయని అన్నారు.

30వ డివిజన్లో దావు బుచ్చయ్య కాలనీలో 1.5 కోట్లతో 4.5 కిలోమీటర్ల పైప్ లైన్ వేశారని, 3.29 కోట్లతో 3 కిమీ పైపింగ్ లైన్ పనులు చేపట్టారని, 14.16 కోట్లతో 3 నియోజక వర్గాలు డ్రైనేజీలను నిర్మించారని, 1.9 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ 33.54 కిమీ నిర్మాణ పనులు చేపట్టారని, 6కోట్లతో విద్యాధర పురంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నారని అన్నారు. 17.4 కోట్లతో 320 మీటర్ల పొడవుతో రైల్వే అండర్ బ్రిడ్జిని మధురానగర్లో ప్రారంభించి, ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చారని, డాగ్ కెన్నెల్స్, పిగ్ షెడ్లు ఏర్పాటు చేశారని, అమృత్ 2.0 ఫైనాన్స్ కమిషన్లో ఇఎల్ యస్ఆర్, డిఎల్ యస్ఆర్ పనులు,74.36 కోట్లతో 25%పనులు పూర్తి చేశారని, 3 నియోజక వర్గాల్లో 73 కోట్లతో పార్కులు, కెనాల్ సుందరీకరణ చేశారని, 12000 టన్నుల చెత్తని మూడు ప్రధాన కాలువల్లో నుండి తీశారని తెలిపారు.

ఆస్తి పన్నులు 109.23 కోట్ల ఆస్తి పన్ను ఈ సం. వసూలు అయింది.ఖాళీ స్థలాల పన్ను 9.80 కోట్లు వసూలు అయిం దని, 18.46 కోట్లు నీటి పన్ను వసూలు అయింది. సేవేజ్ చార్జెస్ 18కోట్లు వసూలు అయిందని, 6.59 కోట్లు వాటర్ మీటర్ ఛార్జీలు వసూలు చేశారని, మొత్తం 163.8 కోట్లు రెవిన్యూ ఆదాయం 2024కి గానూ వచ్చిందని తెలిపారు. పట్టణ ప్రణాళిక లో 1216 దరఖాస్తులు రావడంతో వీటిపై ఆదాయం రూ.561301746 లేఔట్ రెగ్యులర్శేషన్ స్కీం 2020లో భాగంగా 26 కోట్ల 25 లక్షల ఆదాయం వచ్చిందని, ఎన్టీఆర్ పెన్షన్ 67117 మందికి రూ.28 కోట్ల 84లక్షల ఇచ్చారని, కారుణ్య నియామకం ద్వారా 10 మందికి ఉద్యోగాలు ఇచ్చారని, పార్కులు, షాపులు, కళ్యాణ్ మండపాలు, కమ్యూనిటీ హాల్,ఆడిటోరియం, కర్మల భవన్ల నుంచి 19.20 కోట్లు వచ్చిందని తెలిపారు. నగరపాలక సంస్థ ప్రజల క్షేమం నగరాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఎల్లప్పుడూ పని చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

# ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి




**మహిళలు, చిన్నారుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ను రూపొందించింది**

**ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకుని తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోండి**

**గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసింది**

**ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, మార్చి 21, మేజర్ న్యూస్ :** అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం నందిగామ పట్టణంలోని కమ్మ హాస్టల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడకు విచ్చేసిన మహిళలకు, విద్యార్థినులకు శక్తి యాప్పై ఏసీపీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ శక్తి యాప్ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్కు అలర్ట్ వస్తుందన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా, మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ అని తెలిపారు. హోం మంత్రి పదవిని ఒక మహిళకు ఇవ్వడంలో చంద్రబాబు మహిళా పక్షపాతి అని చెప్పకనే చెబుతుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మహిళలు ఏ విధంగా అవమానించబడ్డారో, ఎన్ని విధాలుగా మహిళలపై దాడులు జరిగాయి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్ లో కాల్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చూస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పది పరీక్షలు

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 21, మేజర్ న్యూస్ :** జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్ల కు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యా రావుపేటలోని కర్నాటి రామ్మోహన్రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థు లు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి, ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాల న్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

